ఎస్వీయూ క్యాంపస్‌లో బంద్‌లో పాల్గొన్న విద్యార్థులు

రిజిస్ట్రేషన్ బేజార్...!

'కార్డుప్రైమ్' వేర్..! తిరుపతిలో గందరగోళం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానంలో కార్డుప్రైమ్ 2.0సాఫ్ట్‌వేర్‌ను అమలు చేయడంతో తిరుపతి బాలాజీ జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో క్రయవిక్రయాలకు అంతరాయం కలిగింది. జిల్లాలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కార్డుప్రైమ్2.0 అమలు చేయడంతో చాలామంది ఆ శాఖలో పనిచేసేవారికి ఈసాఫ్ట్‌వేర్ ఉపయోగించే విధానం సక్రమంగా తెలయక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో అమలు చేపట్టారు. ఈసాఫ్ట్‌వేర్ అమలు చేసిన తరువాత జిల్లాలో రిజిస్ట్రేషన్లు మందకొడిగా సాగుతున్నాయి. ఈ విధానం పట్ల ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఈ పద్దతి వల్ల జీవన భృతికి విఘాతం కల్గిస్తుందని దస్తావేజులేఖరులు అంటున్నారు. అవసరమైతే తిరుపతి జిల్లాలో ఉద్యమాలు చేయాలని భావిస్తున్నారు. తిరుపతి బాలాజీ జిల్లా సబ్ రిజిస్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చాలామంది క్రయవిక్రయదారులు కార్యాలయానికి వచ్చారు. రిజిస్ట్రేషన్ సమయంలో తిరుపతిలో ఎక్కడ..? ఏప్రాంతంలో స్థలం ఉంది..? అని సాఫ్ట్‌వేర్‌లో లేకపోవడం వల్ల గంటల తరబడి ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బాలాజీ జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకు 80నుంచి 100డ్యాకుమెంట్‌లు రిజిస్ట్రేషన్ చేసేవారు. కొత్తసాఫ్ట్‌వేర్ వల్ల సుమారు10కూడా సక్రమంగా రిజిస్ట్రేషన్లు జరగలేదు. క్రయవిక్రయదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లా రిజిస్ట్రేషన్ అధికార్లు విజయవాడలో ఉన్న తమ కార్యాలయంలో ఈసాఫ్ట్‌వేర్ గురించి ఉన్నతాధికార్లు దృష్టికి తీసుకువెళ్లి కొంతవరకు సమ్యసను నివారించినట్లు అధికార్లు పేర్కొన్నారు. చాలామంది క్రయవిక్రయదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 2.0గురించి అవగాహన లేకపోవడంతో ఇతరులపై ఆధారపడాల్సి వచ్చింది.

పూర్తిగా ఆన్‌లైన్‌లో : డాక్యుమెంట్ రూపకల్పన విధానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విధానం ప్రజల్లో తమ ఆస్తుల పట్ల భయాన్ని , డాక్యుమెంట్ రైటర్లలో అభద్రత భావాన్ని కలిగిస్తోంది. ఈవిధానం అమలుకు కార్డుప్రైమ్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. ఈసాఫ్ట్‌వేర్‌ను రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేసింది. ఈపద్దతిలో దరఖాస్తుదారులే స్వయంగా డాక్యుమెంట్ రూపొందించుకోవాలి. ఇందుకుగాను రిజిస్ట్రేషన్‌శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి దరఖాస్తు చేసుకోవాడానికి లాగిన్ కావాల్సి ఉంటుంది. అందులో ఏరకమైన డీడ్ రాయించుకోవాల్సి ఉంటుందో ,దానికి సంబంధించిన ఫార్మాట్‌ను ఎంపిక చేసుకుని, ఆవివరాలు నమోదు చేసి, దాన్ని సబ్ రిజిస్ట్రార్‌కు లింక్ పంపిచాల్సి ఉంటుంది. సబ్ రిజిస్ట్రార్ పరిశీలించిన తరువాత ఏమైనా సవరణలు ఉంటే తిరిగి దరఖాస్తుదారుడు మెయిల్ ద్వారా లింక్ ద్వారానే మళ్లి సబ్ రిజిస్ట్రార్ పంపితే ,ఆయన ఓకే చేసిన తరువాత, పార్టీలు ఇద్దరు వేలిముద్రలు వేస్తే సరిపోతుంది. రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయానికి వెళ్లి వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ పిడిఎఫ్ రూపంలో దరఖస్తుదారుడు మెయిల్‌కు పంపుతారు.

స్టాంపులకు సెలవు

2.0 విధానంలో నాన్ జ్యూడిషియల్ స్టాంపు పేపర్లుతో కూడిన డాక్యమెంట్ ఇక కనిపించవు. ప్రజలు డాక్యుమెంట్లు మాన్యువల్ స్టాంపుపేపర్ ఉండాలని కోరుకుంటున్నారు. డాక్యుమెంట్ రైటర్ ద్వారా రూపొందించే డాక్యుమెంటులో ఆస్తి తనకు ఎలా వచ్చిందన్న స్వభావం సమగ్రంగా ఉంటుంది. ఆన్‌లైన్ డాక్యమెంట్‌లో అమ్మిన, సర్వేనెంబర్, హద్దులు ఉంటాయి .రిజిస్ట్రేషన్ తరువాత డాక్యుమెంటు పంపుతారు. దాని ఎన్ని కాపీలైనా ప్రింట్ చేసుకోవచ్చు. ఇలా తీసుకున్న కాపీలను వేర్వేరు వ్యక్తులకు విక్రయించి మోసాలకు పాల్పడే అవకాశం ఉంది.

ప్రజల్లో అవగాన కల్పిస్తున్నాం:కార్డుప్రైమ్ 2.0 విధానాన్ని ప్రజలకు అవగాన కల్పిస్తున్నామని జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి పేర్కొన్నారు. జిలాలో అమలు చేయడనికి షెడ్యూల్ అందిందన్నారు. 2.0గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలు అవగాహన చేసుకోవాలన్నారు.

విద్యాసంస్థల బంద్ సక్సెస్

భావి పౌరుల భవిష్యత్ కోసం తలపెట్టిన...

ప్రజాశక్తి - క్యాంపస్, యంత్రాంగం

భావిపౌరుల భవిష్యత్ కోసం విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేయరాదని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ బుధవారం జయప్రదమయ్యింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయొద్దని తలపెట్టిన ఉద్యమం వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. తిరుపతి బాలాజీకాలనీలో మానవహారం నిర్వహించారు. డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మాధవ్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఆదిలి మాట్లాడుతూ విద్యార్థి, యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం అంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని అన్నారు. కరోనా కష్టకాలంలో లక్షల మందికి ఆక్సిజన్ అందజేసి ప్రాణాలు నిలబెట్టిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టాలన్న ఆలోచన దుర్మార్గమన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఇనుప గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించాలన్న ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు.

తిరుపతిలో మానవహారం

రెండుసార్లు సిఎం జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసినా ఆచరణలో పురోగతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సుమున్, సురేష్, చరణ్, చందు, నవీన్, భాస్కర్, రవి, అక్బర్, సుందర్‌రాజు, ఓంరాజ్, హరిక్రిష్ణ, వినయ్ పాల్గొన్నారు. **క్యాంపస్‌లో...** వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఆదిశేషు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు సుందర్, పిడిఎస్ఒ నాయకులు ఆర్.ఆశ, ఎన్ఎస్‌యుఐ నాయకులు మల్లికార్జున నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు వెన్నుమొకగా ఉంటూ లాభాలు తెచ్చే విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేయరాదంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు హరిత, వినోద్, నిత్య, రామాంజి, అజయ్, సునీల్, వెంకటేష్, భవాని, సాయి, కిరణ్, కుమార్ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు యువ,

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పుత్తూరులో నేతల అరెస్టు

మోహన్ , పిడి ఎస్ యూ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... బంద్ విజయవంతమయ్యింది. విద్యాసంస్థలు ఎక్కడికక్కడ స్వచ్ఛంతంగా మూతబడ్డాయి. విద్యార్థిసంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. ఎఐఎస్‌ఎఫ్ నాయకులు సంగనపల్లి సురేష్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జాకీర్ సంయుక్తంగా నిరసన చేపట్టి బంద్‌ను జయప్రదం చేశారు. **పుత్తూరులో...** ఎఐఎస్‌ఎఫ్, సిపిఐ, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఆర్‌డిఎం గేటు సర్కిల్లో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సును ఆపి బంద్‌కు సహకరించాలని కోరారు. పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. సిపిఎం జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్, సిపిఐ నాయకులు మహేష్‌లను అరెస్టు చేసి, సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. **వరదయ్యపాలెంలో**...కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ విజయవంతమయ్యింది. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బాషా పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు

ఫారెస్ట్ అధికారి ఇంట్లో ఏసీబీ సోదాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని 14,400 ఫిర్యాదులు రావడంతో ఫారెస్టు అధికారి ఇంట్లో ఏసీబీ సిఐయు అధికారులు సోదా చేశారు. విజయవాడకు చెందిన అధికారులు ఏక కాలంలో ఏడు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. మాధవరావు భార్య పేరుతో చెర్లోపల్లి గ్రామంలో 245.4 చదరపు అడుగుల జిప్లస్ టు ఇల్లు, మాధవరావు పేరుతో అవిలాలలో 305 చదరపు గజాల జిప్లస్ ఫోర్ ఇల్లు, పుంగనూరులోని వలపలవారిపల్లి గ్రామంలో 242 చదరపు గజాల జిప్లస్ వన్ భవనం,రామసముద్రం మండలం ఏటవాకిలి గ్రామం, పుంగనూరు మండలం మిలిమిదొడ్డి మాగంధపల్లె, రాగనపల్లి గ్రామాల్లో 14 ఎకరాల 9 సెంట్ల వ్యవసాయ భూమి, తొండవాడలో ఒకటి, పాత కాలువలో రెండు, మెండగుంటలో ఒకటి మొత్తం నాలుగు ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. ఏడు లక్షల విలువ చేసే మారుతీకారు, రెండు ద్విచక్రవాహనాలు, లక్షా 64వేల 900 రూపాయల నగదు, 1062 గ్రాముల బంగారు, 1.5 కిలోల వెండి వస్తువులు, 20 లక్షల 51వేల విలువైన గృహోపకరణాలు, బ్యాంకు బ్యాలెన్స్ నాలుగు లక్షలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎనిమిది లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.

స్విమ్స్‌ను సందర్శించిన టిటిడిఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఎవి ధర్మారెడ్డి బుధవారం ఉదయం జేఈవో సదాభార్గవి, ఎఫ్ఎస్‌సిఎఒ బాలాజీ, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, స్విమ్స్ సంచాలకులు ఆర్‌వి కుమార్‌లతో కలిసి సందర్శించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రూ.2.75 కోట్ల విలువ గల పింక్ బస్సును స్విమ్స్‌కు విరాళంగా అందించారు. ఈ పింక్ బస్సును పరిశీలించిన అనంతరం ఈవో మాట్లాడుతూ 40 ఏళ్లు పైబడిన మహిళలందరికీ అడ్వాన్స్ క్యాన్సర్ టెస్ట్‌లను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. త్వరలోనే మరో బస్సు అందుబాటులోకి రానుందని తెలిపారు. స్విమ్స్ క్యాజువాల్టీ విభాగాన్ని సందర్శించి అధికారులకు, వైద్యులకు తగు సూచనలు ఇచ్చారు. త్వరలోనే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అందుబాటులోకి తెస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా స్విమ్స్‌లో కాటరాక్ట్ ఆపరేషన్లు చేసుకున్న పేషంట్లను ఈవో పరామర్శించారు.

స్విమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెక్ ప్యాకేజీల విధానం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్‌లో పేషంట్ల సౌకర్యార్థం వివిధ రకాలైన మాస్టర్ హెల్త్ చెక్‌అప్ ప్యాకేజ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్విమ్స్ నందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు వారి ఆధ్వర్యంలో స్విమ్స్ క్లినిక్ నందు ఓ.పి విభాగం ద్వారా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నమోదు చేసుకొని, వివిధ రకములైన మాస్టర్ హెల్త్ చెక్‌అప్ ప్యాకేజ్ ల ద్వారా పేషంట్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి అన్నారు. త్వరలోనే కార్డియాక్ హెల్త్ చెక్‌అప్ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించారు. ముందుగా ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయదలచుకొన్న వారు 8333997968 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

హాథీరాంజీ మఠం ఆస్తి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

హాథిరాంజీ మఠానికి సంబంధించిన స్థిరాస్తిని లీజు ద్వారా పొంది లీజు నగదు మఠంకు చెల్లించకుండా అక్రమంగా 2005 నుండి అనుభవిస్తున్న స్థిరాస్తిని బుధవారం హాథిరాంజీ మఠం ఫిట్ పర్సన్, డిప్యూటీ కలెక్టర్ కె. రమేష్ నాయుడు పోలీసులు, రెవెన్యూ, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో రమేష్ నాయుడు మాట్లాడుతూ తిరుపతి నగర పరిధిలోని రాములవారి గుడి ఉత్తరమాడ వీధిలో హాథిరాంజీ మఠంకు సంబంధించిన 7-1-10 డోర్ నెంబర్ గల ఇంటిలో గతంలో మఠంలో పరిపాలన అధికారిగా పనిచేసిన విపి మిశ్రా తన మేనకోడలు మనీషాపై లీజు ప్రక్రియ ద్వారా నివాస ఇంటిని పొందారన్నారు. అప్పటి నుండి లీజునగదు చెల్లించకపోవడంతో ఈ ఏడాది జూన్, సెప్టెంబర్ లో నోటీసులు ఇచ్చామని, రిజిస్టర్డ్ పోస్ట్ పంపిన తీసుకోవడానికి నిరాకరించారన్నారు. ప్రస్తుతం వీపీ మిశ్రా ఈ ఇంటిని వదిలి స్వస్థలమైన మధ్యప్రదేశ్ కు వెళ్లారని, వాళ్లు తిరిగి వచ్చి మఠంకు సంబంధించిన బకాయిలను చెల్లిస్తే వారి సామాన్లను వారికి అప్పగిస్తామన్నారు. హాథిరాంజీ మఠంకు సంబంధించిన అంగళ్ళు ఎవరైతే లీజు ద్వారా పొందారో వారు సకాలంలో మఠంకు చెల్లించవలసిన అద్దె బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఇదేవిధంగా వారి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ స్వాధీన కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ప్రత్యేక తాహశీల్దార్ రమేష్, సర్వేయర్ రమేష్, మఠం పర్యవేక్షణఅధికారి సీతారామయ్య, వీఆర్వోలు ఆశ, మునికుమారి, మఠం సిబ్బంది పాల్గొన్నారు

పేదలకు పట్టాలిచ్చే వరకూ పోరాటం

పేదలను ఉద్దేశించి మాట్లాడుతున్న వి.నాగరాజు, డి.జనార్ధన్

ప్రజాశక్తి - నాగలాపురం

పేదల ఇంటి స్థలాలకు పట్టాలిచ్చేంత వరకూ పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు హెచ్చరించారు. బుధవారం నాగలాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద సుందరయ్య కాలనీలో గుడిసెలు వేసుకుని నివాసం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పేదలందరికీ ఇంటి స్థలాలు పంచుతుంటే,

విఆర్ఒ హామీతో సిపిఎం ధర్నా విరమణ

నాగలాపురంలో మాత్రం స్థానిక నాయకులు విరుద్ధంగా వ్యవహరించడం దారుణమన్నారు. గత 13 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటుంటే, పట్టాలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఇంటిపట్టాల కోసం దీర్ఘకాలికంగా సిపిఎం ఆందోళన చేస్తూనే ఉందన్నారు. పేదలకు నివాస స్థలాలు, పక్కా ఇళ్లు, ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ 13 ఏళ్లుగా విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే వారి వైపు కన్నెత్తి చూడని అధికారులు, ఎన్నికలపుడు మాత్రం ఓట్లను దండుకునేందుకు వస్తారన్నారు. నాగలాపురం నుంచి టిపి పాలెం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోగా. రెండుసార్లు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన నాయకులు సింగిల్ రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. అధికారులు స్పందించి పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని

హామీ ఇస్తున్న విఆర్ఒ

డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే లబ్దిదారులతో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు. విఆర్ఒ నాగభూషణం స్పందిస్తూ అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెలుగు రమేష్, నాగలాపురం నాగరాజు, రామచంద్రారెడ్డి, ఆర్.మురగేష్, అముదా, దినమణి, సుబ్బమ్మ, బాలాజీ, అమృత, కోదండపాణి పాల్గొన్నారు.

రైతులు అడిగిన వెంటనే విద్యుత్ సర్వీసులు : సిఎండి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విద్యుత్ వినియోగదారులకు అందించే సేవల్లో అలసత్వం వద్దని ఎపిఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం సంస్థ అధికారులతో సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో అధికారులు/సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. విద్యుత్తు అంతరాయాలపై నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

జగనన్న రైతునేస్తం సేవల ద్వారా నిర్ణీత సమయంలో దరఖాస్తులను పరిశీలించి, వెంటనే సర్వీసులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నియంత్రికలు మరమ్మతుకు గురైతే తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో హెచ్ టి సర్వీసుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యుత్

బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.ఎన్. బాబు, ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, కె. శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

వీధి పందులు పట్టివేత

తిరుపతిటౌన్ : మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ హరిత ఐఎఎస్ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక డ్రైవ్ ద్వారా వీధుల్లో తిరుగుతున్న 68 పందులను పట్టి తరలించినట్లు తిరుపతి నగరపాలక సంస్థ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రా రెడ్డి తెలిపారు. శానిటేషన్ సిబ్బంది, తిరుపతి అర్బన్ పోలీసు వారి సహకారంతో తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, శ్రీనగర్ కాలనీ, నారాయణపురం, ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజీ రోడ్, శెట్టిపల్లి ప్రాంతాలలో 68 వీధి పందులను ప్రత్యేక క్యాచింగ్ టీమ్ చేత పట్టించి తరలించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో పందుల వలన ఎన్సిఫలైటిస్ అనే జూనోటిక్ వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

'ప్రజాశక్తి'తో 'జోష్' ప్రాపర్టీస్ అధినేత ఆరూరు ఈశ్వర్ ప్రకాష్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో పుట్టి పెరిగిన తాను వ్యాపార రంగంలో ప్రవేశించి, పలువురికి ఉపాధి కల్పిస్తూ, సొంతింటి కోసం కలలు కంటున్న పేద, మధ్యతరగతి ప్రజల ఆశయాలు తీర్చే విధంగా 'జోష్' ప్రాపర్టీస్ నిర్వహిస్తున్నానని, ఆ ప్రాపర్టీస్ అధినేత డాక్టరు ఆరూరు ఈశ్వర్ ప్రకాష్ తెలిపారు. తాను ఎదుగుతూనే పది మందికి సహాయపడే నైజం తనదని వెల్లడించారు. ఇటీవల తనను కలిసిన 'ప్రజాశక్తి'కి ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయన మాటల్లోనే...

ఆరూరు కుప్పయ్య, చంద్రమ్మ దంపతులకు జేష్టకుమారిడిని. 1974, జూలై 12న తిరుపతిలో జన్మించాను. మొదటినుంచి వ్యాపార రంగంపై ఎక్కువ మక్కువ. సంపన్నుడిగా ఎదిగి, పదిమందికి సహాయపడాలన్నది లక్ష్యం. చిరు వ్యాపారిగా నా పయనాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ కోట్లాది రూపాయలతో వ్యాపారరంగాన్ని నడిపేస్థాయికి ఎదిగాను. 1992లో ఈశ్వర్ వీడియో సర్కిల్‌ను ప్రారంభించాను. అనంతరం 1993లో హరిఓం ఎంటర్‌ప్రైజెస్‌లో వైఎస్‌బాబు వద్ద రెప్రెజెంటేవ్‌గా జాయిన్ అయ్యా. అక్కడ కొన్ని నాళ్లు అనుభవం గడించిన తర్వాత 1995లోఆర్‌సి కెమికల్ బిజినెస్‌ను ప్రారంభించాను. 1998లో రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశించా. మొదట్లో ఏజెంట్‌గా ఉన్నా. రియల్ ఎస్టేట్ రంగంలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. అయినా మొక్కవోని ధైర్యంతో పడిన చోటే దొరకబుచ్చుకోవాలని భావించి, కసితో, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లా. అక్కడ నుంచి ఇక వెనుతిరిగి చూడలేదు. 2008లో ఆర్‌సి డెవలపర్స్‌ను ప్రారంభించి, విజయవంతంగా 8 వెంచర్స్‌ను పూర్తి చేశారు. 2019లో మైరాన్ హోమ్స్‌కు డైరెక్టర్‌గా వ్యవహరించారు. అంచలంచెలుగా ఎదుగుతూ 2020, అక్టోబరు 18న జోష్ ప్రాపర్టీస్‌ను ప్రారంభించారు. తిరుపతిలో 4 వెంచర్లు, నెల్లూరు జిల్లాలో 2 వెంచర్లు వేశారు, కడపలో సైతం బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభించి వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాను. ప్రతి పేద, మద్యతరగతి ప్రజలకు ఇంటిస్థలాలను సరసమైన ధరలకే అందిస్తూ, న్యాయబద్ధంగా అన్ని అప్రూవల్స్ పొందిన భూములను వినియోగదారులకు అందిస్తూ అందరి మన్ననలను పొందాను. 1999లో డాక్టరు రేఖతో వివాహం అయ్యింది. మాకు డాక్టరు రిషి శ్రీవాత్సవ్, జోషి శ్రీవాత్సవ్ ఇద్దరు కుమారులు. శ్రీవాత్సవ్ నా దారిలోనే నడుస్తూ వ్యాపారంగంలోకి ప్రవేశించి, చేదోడు వాదోడుగా ఉంటూ తన ప్రతిభ చాటుతున్నాడు.

సేవా రంగంలో సైతం..

వ్యాపార రంగంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ఎంతో మంది సొంతింటి కలను నెరవేర్చాను. మరో పక్క సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు ఖర్చు చేయాలని సంకల్పించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. అనాధలు, పేద విద్యార్థులను చదివించడంతో పాటు, పేదలకు శీతాకాలంలో దుప్పట్లు పంపిణి చేయడం, వస్త్రదానం, అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించాను. కరోనా సమయంలో ప్రాణవాయువు (ఆక్సిజన్) పరికరాలను అందించాను. ఆయన సేవలను గుర్తించిన బెంగుళూరుకు చెందిన భారత్ విచ్చువల్ యూనివర్శిటీ 2020 మార్చి 17న డాక్టరేట్‌తో సత్కరించింది. సొంతంగా అనాధ శరణాలయం, వృద్ధాశ్రమం, గోశాల వంటి వాటివి నెలకొల్పి మరింత మంది అభాగ్యులను ఆదుకోవాలనే లక్ష్యంతో ముందుకెళ్లుతున్నాను. ఓపిక ఉన్నంత వరకు మరింత మందికి సేవా కార్యక్రమాల ద్వారా సహాయపడతాను.

బీఎస్ఎస్ పట్టణ అధ్యక్షులుగా దినేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా మఠం దినేష్ నియమితుల య్యారు. ఆయన ఎంపికను నిర్ధా రిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ బుధవారం నియామక పత్రం అందిం చారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లా డుతూ బీసీల గొంతుకై పోరాడేందుకు తనకు పదవి వచ్చేలా పాటుపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బీసీల సమస్యలపై అలుపెరగ కుండా పోరాడ తానని స్పష్టం చేశారు. ఆయనతో పాటు బీసీ సంక్షేమసంఘం శ్రీకాళహస్తి నియోజక వర్గ అధ్యక్షులు టి గురు సాయి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దినేష్

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి -కెవిబిపురం: 39 పంచాయతీలు ఉన్న కేవిబిపురం మండల ప్రజలకు వర్షా కాలంలో వచ్చే వ్యాధు లపై ఏఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని డాక్టర్ కటారి కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధు లపై గ్రామాలలో ప్రజలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాకాలంలో ముఖ్యంగా రెండు కారణాల వల్ల వ్యాధులు వస్తాయని అవి ఒకటి కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులు, రెండవది దోమల ద్వారా వచ్చే వ్యాధులు, కలుషితమైన నీరు ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల టైఫాయిడ్, విరోచనాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. దోమల వల్ల మలేరియా, వైరల్ ఫీవర్, డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రపరచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే కొంత వరకు వ్యాధులను అరికట్ట వచ్చునని వైద్య సిబ్బంది సూచించారు. వాటిని పాటిస్తే వ్యాధుల బారి నుండి కాపాడు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కటారి కుమార్

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి -కెవిబి పురం: కెవిబి పురం మండలంలోని కేవిబిపురం, ఆరే పాఠశాలలో విద్యార్థులకు అంది స్తున్న మధ్యాహ్న భోజ నాన్ని ఎంఇఓ 2 రవికుమార్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న పోషక ఆహార విషయంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సహించేది లేదని విద్యార్థులకు రుచికరమైన పోష కాహారం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంద న్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అందజేయాలని అప్పుడే వారు మంచి మార్కులు సాధించేందుకు వీలు పడుతుందని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. అనంతరం రికార్డులు పరిశీలించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇవో-2 రవికుమార్

ఘనంగా దిలీప్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు కుమా రుడు, ప్రముఖ వ్యాపా ర వేత్త ఎస్సీవీ దిలీప్ నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వ హించారు. ఎస్సీవీ యూత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ వ్యాపార వేత్తగా, రాజకీయ నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. నారాయణ యాదవ్, మద్దినేని మురళి నాయుడు, రాజా నాయుడు, మధు నాయుడు, హరి, ఢిల్లీ ప్రతాప్, చందు, యాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీవీ దిలీప్ నాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

భవిష్యత్తుకు గ్యారెంటీ..బాబు ష్యూరిటీ: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం పరమేశ్వర మంగళం పంచాయతీ పరిధిలోని మీ కోసం–మీ టిడిపిలో భాగంగా టిడిపి చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టిడిపిని గెలిపిస్తే ప్రజలకు అందే పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు డి రవికుమార్, రూరల్ ప్రధాన కార్యదర్శి ఏ బాలాజీ, పుత్తూరు టౌన్ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు మాజీ సర్పంచ్ జయకర్,లక్ష్మీపతి నాయుడు,మాజీ అధ్యక్షులు కరుణ యాదవ్, మాజీ ఎంపీటీసీ.ఆదిమందడి,తడుకు సర్పంచ్. వెంకటేష్ బొబ్బిలి యాదవ్, ప్రవీణ్, జయచంద్ర నాయుడు, ఈశ్వర్ నాయుడు, రామసముద్రం మహేష్, మోహన్ రాజ్, మహేష్, ప్రకాష్, బుజ్జిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట గజపతి, శాంత రాజు, జగదీష్, సుబ్బు, వెంకటేష్, హరి గోపాల్, మోహన్ బాబు, ఐటిడిపి కోఆర్డినేటర్ ఈశ్వర్ యాదవ్, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -తొట్టంబేడు: మండలంలోని బసవయ్య పాలెం భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న కొత్త కన్నలి ఎస్టీ కాలనీకి చెందిన విద్యార్థి కె ధనశేఖర్ ప్రమాదవశాత్తు 2016లో మృతి చెందాడు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులు ధన శేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్నారు. బుధవారం విద్యార్థి కుటుంబ సభ్యులు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు భవితా కేంద్రంలో నోట్ బుక్స్, పెన్సిల్స్, రబ్బర్లు, స్వీట్స్ అందజేశారు. కార్యక్రమంలో ధన శేఖర్ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారతీయుల ఆరోగ్య రహస్యం సనాతన వైద్యం

- మాకాల సత్యనారాయణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భారతీయుల సంపూర్ణ ఆరోగ్య రహస్యం సనాతన వైద్య విధానమే కారణమని, ఇదే విషయాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుజరాత్ కేంద్రంగా అధ్యయనం చేయడానికి పూనుకుందని ప్రముఖ ఆక్యుపంక్చర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ భారత్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాకాల సత్యనారాయణ తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్యుపంక్చర్ వైద్యంతో మానవ శరీరంలో ఉత్పన్నమయ్యే ఆరోగ్య సమస్యలకు సమూల పరిష్కారం మార్గాలు మానవ శరీరంలో ఉన్నాయన్నారు. మానవ శరీరంలోని కొన్ని నాడుల కేంద్రాలను వైద్యుల సూచన ప్రకారం కదిపినట్టు అయితే ఆయా రుగ్మతులు తొలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పా జాయింట్ సెక్రటరీలు గాండ్ల పుష్పలత, చెన్నప్పారావు, రాజ్ కుమార్, ఆక్యుపంక్చర్ ఎక్స్పర్ట్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్ లో ఎస్వీయూకి ఉన్నత స్థానం

ప్రజాశక్తి - క్యాంపస్ : క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ – 2024 సంవత్సరం లో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ 451–500 ర్యాంక్‌ను, క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2024లో దక్షిణా సియాలో 125 ర్యాంక్ ర్యాంక్ పొందిందని ఎస్వీయూ ఉప కులపతి ఆచార్య కె. రాజారెడ్డి వెల్లడించారు. పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ ను ప్రకటించారన్నారు. దక్షిణ ఏసియాలో 125 ర్యాంక్ సాధించడం పట్ల శ్రీ వేంకటేశ్వర యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రాజా రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించి న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, రీసెర్చ్ స్టూడెంట్స్, పీజీ స్టూడెంట్స్ తదితరు లందరినీ అభినందించిన వైస్ ఛాన్సలర్ రానున్న రోజుల్లో యూని వర్సిటీకి గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ ఘనత సాధించి నందుకు రిజిస్ట్రార్ హర్షం వ్యక్తం చేస్తూ అధ్యాప కులను అభినం దించారు.

రెండేళ్లలో 2,030 గుండె శస్త్రచికిత్సలు: టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో వైద్యులు రెండేళ్ల వ్యవధిలో రికార్డు సంఖ్యలో 2,030 గుండె శస్త్ర చికిత్సలు పూర్తి చేశారని టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి తెలిపారు. ఎనిమిది మందికి గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు చేయగా ఏడు విజయ వంతం అయ్యా యని, వీరు ఆరోగ్యంగా జీవనం సాగిస్తున్నారని తెలి పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో బుధవారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో చిన్న పిల్లల కోసం ఆసుపత్రి ఉండాలన్న ఉద్దేశంతో సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి 2021 అక్టోబరులో ఈ ఆసుపత్రిని ప్రారంభించారని తెలిపారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది వైద్యులు, నర్సుల బృందం కలిసి ఎంతో అంకిత భావంతో రోగులకు సేవలు అందిస్తున్నారని చెప్పారు.

కోట్లు విలువ చేసే భూమి కబ్జా

- నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు
- 18న హైకోర్టులో వాదన అంటున్న విఆర్ఓ

ప్రజాశక్తి -వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాల పక్కనే ఉన్న స్థలం జూన్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంకటగిరిలో బహిరంగ సభకు ఏర్పాటు చేసిన స్థలం ఎదురుగా ఉన్న చెవిరెడ్డిపల్లి రెవెన్యూ లో సర్వేనెంబర్ 96 లోని స్థలం ఆదివారం కబ్జాకు గురైంది. వెంకటగిరినుంచి తిరుపతి హైవే మార్గంలో ఉన్న భూమి కావడంతో దాని విలువ కొన్ని కోట్ల రూపాయలు విలువ కలిగిన ప్రభుత్వ భూమిని కొందరు రాళ్ళు నాటినా రెవెన్యూ అధి కారులు ఎలాంటి చర్యలు లేకుండా చోద్యం చూస్తు న్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థలాన్ని గత కొంతకాలంగా హైకోర్టులో వ్యాజ్యంలో ఉన్న సంగతి పట్టణ ప్రజ లకు తెలిసిందే. అయితే కోర్టు ఉత్తర్వులు ఎవరికీ రాకపోగా దానిపై కన్నుపడ్డ కొంత మం ది నా యకులు ఆదివారం సెలవు కావడంతో అధికారు లు లేని సమయంలో రాళ్ళు నాటారు. సోమవారం నుండి రెవెన్యూ అధికారులు ఆ స్థలంలో ఉన్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, నాటిన రాళ్లను తొలగించకుండా మౌనంగా చూస్తూ ఉండడంతో ఆక్రమణదారులకు తమ చేతివాటం చూపిస్తున్నట్లు పట్టణ ప్రజలు వాపోతున్నారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను వారిపై చర్యలు తీసుకోకుండా ఆ రెవెన్యూ క్లస్టర్ సంబం ధించిన గ్రామ రెవెన్యూ అధికారి తూతూ మంత్రంగా పరిశీలించి ఆక్రమణ దారులకు నోటీసులు పంపకుండా కాలయాపన చేస్తు న్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలం కబ్జాపై ప్రజాశక్తి రెవెన్యూ అధికారులను వివరణ కోరగా దాటవేసే ధోరణితో మాట్లాడడం ఆశ్చర్యాన్ని గురి చేసింది.ఎంతోకాలంగా హైకోర్టు వాదనలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నా సుమారు 15 కోట్లు విలువచేసే భూమిలో రాళ్ళు పాతి నాలుగు రోజు లు అవుతున్నా పట్టించుకునే నాథుడే కరు వయ్యాడు.

విఆర్‌వో వివరణ

వెంకటగిరి మండలం చెవిరెడ్డిపల్లి సర్వేనెంబర్ 96 లో భూమి హైకోర్టులో వాదనలో ఉందని అది నవంబర్ 18 తేదీన పూర్తి వివరాలు తెలుస్తాయని మాకు తెలియకుండా కొంతమంది రాళ్లను నాటి ఉన్నారని వాటిని పరిశీలించా రన్నారు. అయితే అది కోర్టులో ఉన్నందున తహశీల్దారు దృష్టికి తెలిపామని వారి సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని విఆర్‌వో తెలిపారు.

In the Court of III Small Causes at Chennai

M.C.O.P.No. 463 of 2023

1. Mrs.Poongodi,
2. Mrs.Geetha ... Petitioners.

-Versus-

1. Mr.Syed Imran,
2. M/s.Reliance General Insurance Co.Ltd., ... Respondents.

To
Mr.Syed Imran,
S/o.Syed Abdul Rahaman,
Madavamala, Yerpadu, Chittoor District,
Andhra Pradesh, PIN: 517 619.

Take notice that the above case was posted for hearing on 21.12.2023 for your appearance before the Hon'ble III, Small Causes Court. Kindly make your presence before Hon'ble III Small Causes Court, Chennai on 21.12.2023 either in person or through your Counsel at about 10.30 a.m failing which the matter will be heard and decided in your absence.

By **Mr.S.R.MUKESH ARAVIND,**
COUNSEL FOR PETITIONER

సయ్యద్ తాజుద్దీన్‌కి ఘన సన్మానం



సయ్య ద్ తాజుద్దీన్ ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలో డాక్టరేట్ ప్రదానం సందర్భంగా సయ్యద్ తాజుద్దీన్ కి ఘన సన్మానం నిర్వహించారు. ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి గూడూరుకే పరిమితం కాకుండా గూడూరు డివిజన్ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టి అధి కారులు, రాజకీయ నాయకులు ప్రజల ఆశీస్సులు పొందుతూ ముందుకు సాగుతూ కేంద్ర ది బెనిక్ ఫీస్ జాతీయ స్థాయి అవార్డు అందుకున్న డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ కి వైసిపి సీనియర్ నాయకులు, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తిని విజయకుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తిని విజయకుమార్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం పేరిట ట్రస్ట్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న తాజుద్దీన్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానన్నారు. వైసిపి బీసీ సెల్ కార్యదర్శి బట్ట గోపి యాదవ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టంలో ఆయనకు ఆయనే సాటి అని అలాంటి వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం దక్కటం తమకు చాలా ఆనందంగా వుంద న్నారు. అనంతరం సయ్య ద్ తాజుద్దీన్ కి అందరూ కలిసి గజమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

చదరంగం పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

చిల్డ్రన్స్ డేను పురస్కరించుకొని గూడూరు డి ఆర్ డబ్ల్యు కళాశాలలో ఈ నెల 7వ తేదీ చదరంగ పోటీలు నిర్వహించారు. విజేతైన విద్యార్థులకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర చౌదరి, వైసిపి సీనియర్ నాయకులు, ప్రజా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు దగ్గోలు సురేంద్రబాబు, రాఘవులు, డిఆర్‌డబ్ల్యు కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఎస్‌కె జిలాని, వైసిపి గూడూరు మీడియా కన్వీనర్ గంపాల చందు, కప్పుగ్ అల్తాఫ్, దుగ్గన వినోద్ కుమార్, నేహమ్మ, గిరిబాబు, జారంగ్, మనోజ్ కుమార్, ఎస్‌కె అమ్మద్దిన్, ఎన్ఎస్ఎస్ స్వామి పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగించారు..న్యాయం చేయండి..

ఎమ్మెల్యే సంజీవయ్యకు సమస్యలు వివరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఎమ్మెల్యేకు పారిశుద్ధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి -నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాల్టీలో నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను తొమ్మిది నెలల క్రితం తమను విధుల నుంచి అర్థాంతరంగా తొలగించారని జీవనం కష్టంగా మారిందని తమకు న్యాయం చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పారిశుద్ధ కార్మికులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బుధవారం కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాధిత కార్మికులు మాట్లాడుతూ ఏ విధి కొంత మందికి అర్థాంతరంగా తొలగించారని ఈ కారణంగా తొమ్మిది నెలలుగా జీవనం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మరో జీవనాధారం లేదని వెంటనే తమను విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు. కమిషనరుని ఎన్నిసార్లు కలిసినా ' రేపు మాపో...' అంటూ తమను తిప్పుకుంటున్నారని వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్పందిస్తూ తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

టపాకాయల దుకాణ యజమానులకు ఆర్డిఓ ఆదేశం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేయనున్న టపా కాయల దుకాణాల వద్ద నిబంధన ల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో ఎన్ రవి శంకర్ రెడ్డి సంబంధిత దుకాణదారులను ఆదేశించారు. స్థానిక శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం టపాకాయల దుకాణ దారులతో యజమానులతో ఆర్డీవో సమావేశ మయ్యారు. దుకాణాలకు ఇరువైపులా నీటి సదుపాయం అందుబాటులో ఉంచాలనీ, ముందూ, వెనక భాగాన దారి ఉండేలా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ప్రతి దుకాణాన్ని జింక్ రేకులతో మాత్రమే ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ తీగలు ఎక్కడా షార్ట్ సర్క్యూట్ లేకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని వివరిం చారు. దుకాణాల వద్ద వ్యర్థాలు పడేయకుండా మున్సిపల్ డస్ట్ బిన్ లలో వేయాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, 100 మీటర్ల మేర నో స్మోకింగ్ జోన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దుకాణ దారులే తమకు తాము సెక్యూరిటీ, పార్కింగ్ సదు పాయాలు కల్పించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే ఫైర్ వెహికల్, అంబులెన్సు వచ్చేందుకు ఏర్పాట్లు ఉండాలన్నారు. దుకాణాల్లో 500 కిలోలకు మించి టపాకాయల నిల్వలు ఉండరాదని, 18 ఏళ్ల లోపు వారు పనిలో ఉంటే చర్యలు తప్పవని హెచ్చ రించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తహశీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, వన్ టౌన్ ఏఎస్ఐ మణి, అగ్నిమాపక అధికారి నగేష్ రెడ్డి పాల్గొన్నారు.

భూముల రీ సర్వే పక్కాగా నిర్వహించాలి: జిల్లా సర్వేయర్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో భూముల రీ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా రీ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి జయరామ్ తెలిపారు. మండల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు భార్గవితో భూ సర్వే సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే ఒక గ్రామంలో సర్వే జరుగుతుందని ఈ సర్వేను రైతుల సమక్షంలో సర్వేను చేపట్టాలని తెలిపారు. భూముల రీ సర్వే జరిగేటప్పుడు గ్రామ సభలు నిర్వహించి సర్వేలు చేయాలన్నారు. రీ సర్వే తో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. అనంతరం సచివాలయ సర్వేలకు పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వేయర్ రవిశంకర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...

EA.No: 355/2022 IN OS.No: 408/2016.

1.గంగపట్నం వేదవల్లి వగైరాలు.
...పిటీషనరు/వాదులు.

మరియు

1.చిమట ఇందిరప్రియదర్శిని. వగైరాలు
...రెస్పాండెంట్లు(ప్రతివాదులు.

To,
R11) గంగపట్నం మురళీధర్
S/o హేమదలీచ్చాయు, D.No:12-5-12,
ప్రశాంతి నగర్, తిరుపానుదం, చిత్తూరు జిల్లా.

పై నెం. దావాలో I.A No:355/2022 లో మరియు I.A No: 357/2022, I.A No:358/2022 లో పై కోర్టు వారి నుండి అనేక పర్యాయాలు నోటీసులు జారీ చేయుచున్నా మీరు నోటీసులు తీసుకొని కారణంగా ఈ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది.17-11-2023 కి వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాలో I.A No:355/2022, I.A No:357/2022, I.A No:358/2022 మీ పరోక్షమున తీర్మానించబడును. (కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
బి.అనిల్ కుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

గూడూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

I.A. NO. 370 / 2023, O.S. NO. 374 / 2021

1. తరుగు రమణయ్య (Died)
2. తరుగు సుబ్రమణ్యం .... పిటిషనరు/వాది

Vs

1.ముప్పాళ్ళ పద్మావతమ్మ
2. ముప్పాళ్ళ రఘురామరాజు
3. ముప్పాళ్ళ రమేష్
....రెస్పాండెంటు/ప్రతివాదులు

నోటీసు

R2. ముప్పాళ్ళ రఘురామరాజు, S/oలేట్ రామరాజు, రాజుపాళెం గ్రామం, కలువాయ మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.

R3. ముప్పాళ్ళ రమేష్, S/o లేట్ రామరాజు, రాజుపాళెం గ్రామం, కలువాయ మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు/వాది మీ మీద I.A. NO. 370 / 2023 పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషనులో మీకు నోటీసు నిమిత్తం తేది. 27-11-2023న వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని పై వారి కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పి. గోపాల్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
పి. నరేంద్ర, బి.యస్సీ, ఎల్ఎల్.బి.,
పిటిషనరు / వాది తరపు న్యాయవాదులు,
గూడూరు.

తొలగించిన క్షురకులను విధుల్లో చేర్చుకోవాలి: రాధాదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల శ్రీవారి కల్యాణ కట్టలు విధులనుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలని టిటిడి ఉమెన్ బార్బర్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాధాదేవి విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాధాదేవి మాట్లాడు తూ గత 12 సంవత్సరాలుగా నాయీ బ్రాహ్మణులకు జీవన భృతి కలిగిస్తున్న క్షురక వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వారిని చిన్నచిన్న కారణాలతో ఉద్దేశపూర్వకంగా విధుల నుంచి తొలగించారని ఆరోపించారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే దృష్ట్యా మొదట్లో శ్రీవారి సేవ పేరుతో వెయ్యి మందిని చేర్చుకున్నారని, ఆపై వారిని పీస్ రేట్ బార్బర్లుగా కొనసా గించాలని ఉత్తర్వులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇటీవల విద్యుత్తు సరఫరా లేని సమయంలో తలనీలాలు తీసుకునేందుకు వచ్చిన వారికి గాయాలు జరిగాయని నెపంతో క్షురకులను తొలగించారన్నారు. విద్యుత్ సరఫరా లేదని తెలిసి టోకెన్లు జారీ చేసి వారిని లోపలికి అనుమతించిన వారిపై చర్యలు తీసుకున్నారా?' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి కులానికి న్యాయం చేస్తూ అందులో భాగంగా నాయి బ్రాహ్మణులకు టీటీడీ పాలక మండలిలో స్థానం కల్పించారన్నారు. అయితే నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన యానాదయ్య పాలకమండలి సభ్యుడుగా ఉండి సాటి నాయి బ్రాహ్మణులకు అండగా నిలవాల్సింది పోయి వారినే ఇబ్బందులు పాలు చేసే విధంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. కళ్యాణ కట్టలు పనిచేసే క్షురకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలన్నారు. పీసి రేటు క్షురకులను టీటీడీ ఎంప్లాయీస్ లాగానే పరిగణిస్తూ వారికి ఎంప్లాయీస్ బెనిఫిట్స్ ను అమలు చేయాలన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రలో దేవాలయాలలో పనిచేస్తున్న క్షురకులను పర్మినెంట్ చేస్తారని హామీ ఇచ్చారని, తిరుమల కళ్యాణ కట్టలో పనిచేసే క్షురకులను పర్మినెంట్ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

16 ఏళ్ల తర్వాత 'కప్పు' కొట్టారు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదహారేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ జట్టు విజేతగా నిలిచింది. శ్రీ వేంకటేశ్వర యూనవర్సిటీ, తిరుపతిలో ఈ నెల 7, 8 వ తేదీలలో జరిగిన అంతర కళాశాలల మహిళా గేమ్స్ పోటీలలో శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శ్రీపద్మావతి మహిళా కళాశాల జట్టుపై విజయం సాధించారు. దాదాపు 16 సంవత్సరాల తర్వాత బాల్ బ్యాడ్మింటన్ కప్పును తిరిగి కళాశాలకు తీసుకు రావడంతో విద్యార్థులు, అధ్యాపకులు, శిక్షణ బృందం ఆనందోత్సాహాల మధ్య మునిగితేలింది. ఈ సందర్భంగా విజేతలను, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారావును, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్, కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్, అడ్వకేట్, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులైన వెంకటస్వామి, కళాశాల సూపరింటెండెంట్ శివకుమార్ అభినం దించారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: టీటీడీ ఎస్వి ఆయుర్వేద కళాశాల హాస్పిటల్ ప్రిన్సిపల్, హాస్పిటల్స్ సూపరిం టెండెంటు డాక్టర్ రేణు దీక్షిత్ ఆధ్వర్యంలో 8వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కాణిపాకం దేవస్థానం ఆస్థాన మండపంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయుర్వేదిక్ వైద్యశాల వారు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు సెంట్రల్ ఆయుష్ మినిస్ట్రీ సూచన మేరకు టిటిడి హాస్పిటల్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారని అందులో భాగంగా 8వ తేదీ కాణిపాకం దేవస్థానం ఆలయ అధికారుల సహాయ సహకారాలతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఫార్మర్స్ కి ఇక్కడ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేణు దీక్షిత్ మాట్లాడుతూ ఉచిత మందులని ఆయుర్వేద హాస్పిటల్ తరపున 300 మందికి పంపిణీ చేశామని, ఎస్వీ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని ప్రజలు పక్షవాతం మొలలు కు సంబంధించిన ప్రత్యేక చికిత్సలు, పంచకర్మ, క్షార సూత్ర, చిన్నపిల్లల వ్యాధులను నయం చేయడానికి చేస్తున్న ప్రత్యేక చికిత్సలను, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన, ఆలయ అధికారులు చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశ్వర్లుకి రవి ఏఈఓ కోదండ రామయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి నోడల్ ఆఫీసర్, ఫార్మసీ ఇంచార్జి డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ నారపురెడ్డి, డాక్టర్ హర్ష వర్ధన్, పీజీ డాక్టర్లు ప్రభాత్, సురేష్, తేజ, కిరణ్, కార్తీక్, లిజిత, శిరీష, నలిని, సుప్రజ, నోబెల్ రాజు, జోష్ణ దేవి పాల్గొన్నారు.

ఈశ్వరమ్మకు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం పరిశోధకురాలు కె.ఈశ్వరమ్మ కు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ విభాగ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిజం విభాగంలోని ఆచార్య ఎన్.వి రమణమ్మ పర్యవేక్షణలో "పబ్లిక్ రిలేషన్స్ ఇన్ కార్పొరేట్ అండ్ గవర్నమెంట్ హాస్పిటల్స్:ఎ స్టడీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు చిత్తూరు జిల్లా" అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఆమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడిం చారు. ఈశ్వరమ్మకు డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

పద్మావతి డిగ్రీ కళాశాలలో అకౌంటింగ్ డే

ప్రజాశక్తి - క్యాంపస్ : శీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహదేవమ్మ ఆధ్వర్యంలో కామర్స్ విభాగం "నేషనల్ అకౌంటింగ్ డే" వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా క్విజ్ పోటీ, ప్రాజెక్టుల ప్రదర్శన (తక్కువ పెట్టుబడి బిజినెస్) నిర్వహించారు. దీనిలో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను కే. సరిత, డి. రాధిక, ఎస్. కుముదిని, జే. నళిని లు నిర్వహించారు. 3 తక్కువ పెట్టుబడి ప్రాజెక్టులను ప్రదర్శించారు. దీనిలో కామర్స్ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యాధికారి బదిలీ

పజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గాయత్రి ఉన్నత చదువు (పీజీ) నిమిత్తం బదిలీపై అయ్యారు. బుధవారం సాయంత్రం ఆమె రిలీవ్ అయ్యారు.ఈ సందర్భంగా సహ ఉద్యోగులు, ఆశ వర్కర్లు ఆమెను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పిహెచ్ సి మరో వైద్యాధికారి డాక్టర్ హమీద్ మాట్లాడుతూ పిచ్చాటూరు మండలం వైద్యాధికారిగా డాక్టర్ గాయత్రి సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ధనంజయులు, సీ హెచ్ ఓ శివయ్య, సీనియర్ అసిస్టెంట్ కరుణాకర్, సూపర్వైజర్ శాంతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదవారికి సాయం చేయడానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని రాజుల పాలెం ఎస్టి కాలనీలో ఉన్న యువ నేస్తం అసోసియేషన్ ఆఫీసులో మహిళలతో సమావేశం జరిగిందని యువ నేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ గ్రామాలకు దూరంగా ఉన్న గిరిజన కాలనీలో ఎక్కువ పేదవారు ఉన్నారని వారిని ఆదుకోవడానికి యువత, మహిళలు ముందుకు రావా లన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం అసోసియేషన్ మండల కోఆర్డినేటర్ అరుణ, నాగమణి, వాలంటరీలు వెంకటేష్, హేమ, లక్ష్మి, ముత్యాలమ్మ పాల్గొన్నారు.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 4 / 2020 , O. S. NO. 167 / 2014

కుంటుమూరి మహలక్ష్మి ..... D.H.R

Vs

షేక్ కుషేర్ ..... J.D.R

వేలం ప్రకటన

పై నెంబరు E.P లో డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది. 22-11-2023 న ఉదయం 10.30 గం॥ని॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ లోపల పైన తెలిపిన కోర్టులో బహిరంగంగా వేలం పాట జరపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, at Present Tirupati District - Gudur Registration District, at Present Tirupati Registration District -Venkatagiri Sub - Registration District- Venkatagiri Municipality- Venkatagiri Revenue - S.No. 279 - Peerjathipet Street - Old Door No. 26-168, Present Door No.22-248/1- RCC- Home and site.

Within the following boundaries:-
East :- House of Shaik Kasim Sahib,
North :- Vacant site of Shaik Nanu Saheb,
West :- House and Site of Shaik Kalesha
South :- House of Venkatamma,
Site measuring East - West, 21 Ft.(6.51 meters) North - South : 14 Ft.(4.34 metrs) Extent of Site 294 Sq. Feet or 33 Sq. Yards or 4.12 ankanams (27.56 Sq. Meters) with RCC house of an extent of 288 Sq Ft. Constructed Therein with in those boundaries.
D.H.R Value Rs. 4,00,000/-
Market Value Rs. 5,35,200/-
Amin Value Rs. 5,00,000/-,

ఇట్లు
పి. గోపాల్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
D.H.R. తరపు న్యాయవాది, గూడూరు.

టిటిడి ధర్మ ప్రచార సమితి ఉమ్మడి నెల్లూరు అధ్యక్షునిగా జయరామయ్య

టిటిడి ధర్మ ప్రచార మండలి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జయరామయ్య

ప్రజాశక్తి-నాయుడుపేట : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి నెల్లూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార మండలి సర్వ సభ్య సమావేశం టిటిడి కళ్యాణ మండపం లో టిటిడి ఆర్గనైజర్ ఆర్ స్వామి నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మ ప్రచార మండలి సభ్యు లు కలిసి అధ్యక్ష కార్యదర్శి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నెల్లూరి జయరామయ్య, నాయుడుపేట ఉపాధ్యక్షు లుగా కె.వి మోహన్ రావు, వరికుంటపాడు, కార్యదర్శిగా సాదే పల్లి రవికుమార్, అల్లూరు, కోశాధికారిగా వేమిరెడ్డి సనత్ కుమార్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు సివి సుబ్రమణ్యం, వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మీరియాల రమణయ్య, డి సురేంద్రబాబు, సూర్యనారాయణ, పోలయ్య, వెంకటేశ్వర్లు, రఘు, సుధాకర్, గౌరమ్మ, బి వెంకటయ్య, భగవత్ బంధువులు పాల్గొన్నారు.

మహిళా వర్ధిల్లు.. ఆకట్టుకున్న సంగీత నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మ్యూజిక్ డాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విభాగంలో నిర్వహించిన ముత్తుస్వామి దీక్షిత ఆరాధన కార్యక్రమాల్లో సంగీత కచేరీలు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీ ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ముఖ్యమైన వారు. వీరి వర్ధంతి కార్యక్రమాలు ప్రతిఏటా నరక చతుర్దశిన జరుపుకుంటారు. దీని సందర్భంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో భాగంగా అష్టాదశ విద్యార్థులు, ప్రాజెక్టు ఫెలోస్ కామాక్షి మౌనిక, సమీరజ శిక్షణలో చక్కగా కీర్తనలు ఆల పించారు. ఈ సంద ర్భం గా హెడ్ ఆఫ్ ది డి పార్ట్ మెంట్ ప్రిన్సిప ల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి విద్యార్థులకు, స్టాఫ్ కు స్కాలర్స్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి సి ప్రొఫెసర్ భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పిహెచ్‌సీ వైద్యాధికారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి–2 గా డి మునిచరిత్ర బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి గాయత్రి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో ముని చరిత్రను ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు సాయంత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న ముని చరిత్ర బదిలీపై వెళ్తున్న వైద్యాధికారి గాయత్రి నుండి బాధ్యతలు స్వీక రిం చారు. ఈ కార్యక్ర మంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ హమీద్ పాల్గొన్నారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)

Roc. No. 14/SPMVV/E.S/A3/2023-24 Date. 08.11.2023

e- Procurement Short Tender Notice

Short Tenders are invited for one civil work in Sri Padmavati Mahila Visvavidyalayam Tirupati.

Bid document down loading start date	**:09-11-2023 at 3.00 PM**
Bid document down loading end date	**:16-11-2023 at 3.30 PM**
Last date & time for receipt of bids	**:16-11-2023 up to 4.00 PM**
Price bid (Financial bid) opening date	**:16-11-2023 at 4.30 PM**

Further details can be seen at Ap E-procurement plotform in and University website www.spmvv.ac.in.

REGISTRAR